RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 272 శుక్రవారం, ఫిబ్రవరి 20 2026, పేజీలు - 8 వెల : 3/-




## తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు

# ముహూర్తం ఫిక్స్

హైదరాబాద్ : సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అంది స్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్ధమవుతున్నారు. మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తు న్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగు తున్నట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యాం౯ంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.

## తెలంగాణ నేతలు బాగా పనిచేస్తున్నారు..

# రాహుల్, ఖర్గే కితాబు..



ఢిల్లీ, ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును అడిగి ఏఐసీసీ నేతలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని రాహు ల్‌గాంధీ సూచించారు. వరి ధాన్యం సాగు, కొనుగోలుకు సంబంధించిన విషయాలపై రాహుల్, ఖర్గే ప్రత్యేకంగా ఆరా తీశారు. తెలంగాణలో ఆయిల్ ఫాం పంటను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంప్రమైజ్ కావొద్దని ఏఐసీసీ నేతలు సూచించారు. పార్టీని బలోపేతం చేయాలని రాహుల్ దిశానిర్దేశం చేశారు.తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చాలా బాగున్నాయని ఏఐసీసీ నేతలు ప్రశంసించారు. గ్రేటర్ ఎన్నికలు ముందు జరపాలా..? లేదా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందు జరపాలా? అనే అంశం క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి నేతలు వచ్చారు. శాఖల వారీగా మంత్రుల నిర్ణయాలని రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది కాబట్టి గెలవొచ్చని, కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గెలవాలంటే క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలని ఖర్గే మార్గనిర్దేశం చేశారు. నేతలు సమష్టిగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని మంత్రులంతా నిరూపించారని రాహుల్‌గాంధీ కితాబిచ్చారు.

## ఇచ్చిన హామీల మేరకు ఈసారైనా

# బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి

: సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్‌ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బడ్జెట్ ఽటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు.ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు



చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టు కోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.2026-2027 సంవత్సరానికి త్వరలోనే రాష్ట్ర ప్రభ ుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బడ్జెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నాను.వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాం ుంచాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బడ్జెట్ కేటాయింపుల్లో విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

# నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..

## సీపీ సజ్జనార్ కీలక సూచనలు..



హైదరాబాద్ : ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్, తదితర రంగాలు దూసుకెళ్తున్నాయి. అయితే సాం౯కేతికత పెరిగిన నేపథ్యంలో ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్ లను ఆశ్ర యిం చడం సాధారణంగా మారింది. అయితే ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఇంజిన్ వెబ్ సైట్లలో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలు.. తస్మాత్ జాగ్రత్తఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం మనకు అలవాటు. అయితే, ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోంది. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలి. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉంది.నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈఓ) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయి.

## స్టాలిన్ కు సుప్రీంకోర్టు షాక్

## తమిళనాడులో ఏంటీ సంస్కృతి



తమిళనాడు:ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధ మమ వుతున్న తమిళనాడుస్టాలిన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇవాళ గట్టి షాక్ ఇచ్చి ంది. ఉచిత పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండి పడింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న ఉచిత పథకాల సంస్కృతిపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇంతకీ సుప్రీంకోర్టు ఆగ్ర హానికి కారణమైన తమిళనాడు ఉచిత పథకాల అంశం ఏంటో ఓసారి చూద్దాం.. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి తాజాగా పేదలకు ఉచిత విద్యుత్ ఇచ్చే విషయంలో 2024 నాటి విద్యుత్ చట్టంలోని నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో 2024 నాటి విద్యుత్ సవరణ నిబంధనలలోని నిబంధన 23ని సవాలు చేస్తూ తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఈ నిబంధన నుంచి తమ ఉచిత పథకానికి మినహాయింపు ఇవ్వాలని కోరింది. దీనిపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.ఎన్నికలకు ముందు తమిళనాడులో ఉచిత పథకాల పంపిణీపై సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు కూడా బలమైన సందేశాన్ని పంపింది. మీరు ఉచిత ఆహారం, ఉచిత విద్యుత్, ఉచిత సైకిల్ ఇవ్వడం ద్వారా తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

## అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం

ఆదిలాబాద్ : ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టప రంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభు త్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు.ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.అధికారులు,



పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సి లర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆ ర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీ సులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమ న్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం౯శారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమ నగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచే శారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే పేర్కొన్నారు.

# సిద్దిపేట నుంచే హరీష్ పై పోటీ, ఇక ఉండదు

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఖాయ మైంది. మే లో కొత్త పార్టీ ప్రకటనకు రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఎన్నికల సంఘం వద్ద ఈ మేరకు కస రత్తు జరుగుతోంది. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే అసె ంబ్లీ స్థానం పైన కవిత తాజా గా స్పష్టత ఇచ్చారు. భవిష్యత్ లో బీజేపీ.. బీఆర్ఎస్ ఉండవంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. అయితే.. కవిత బీఆర్ఎస్ లక్ష్యంగా తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించేలా ప్లాన్స్ సిద్ధం చేస్తున్నట్లు కనిపి స్తోంది. త్వరలోనే రాజకీయంగా తన కార్యాచరణ ప్రకటించేందుకు కవిత సమాయత్తం అవు తున్నారు.జాగృతి అధ్యక్షురాలు.. కేసీఆర్ కుమార్తె కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేసారు. తన తొలి ప్రాధాన్యత సిద్దిపేట.. రెండో ప్రాధాన్యత బోధన్ గా ఉందని వెల్లడించారు. సామాజిక తెలంగాణయే తన ధ్యేయమని, 2029 ఎన్నికల్లో ఈ రెండు నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని చెప్పిన కవిత.. ప్రజలు సూచించిన పేరునే తన పార్టీకి పెడతామని తేల్చి చెప్పా రు. తన కొత్త పార్టీ గురించి ప్రస్తుతం ప్రక్రియ కొనసా గుతుందని.. ఎన్నికల సంఘం వద్ద ప్రాసెస్



జరుగుతుందని వివరించారు. కాగా.. భవిష్యత్ లో బీజేపీ, బీఆర్ఎస్ ఉండదని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. ఎన్నికల వరకు తామే ప్రధాన ప్రతిప క్షమని కవిత చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఒకప్పుడు మంత్రులు ఎర్రవల్లికి పోయేవారని.. ఇప్పుడు ఢిల్లీకి పోతున్నారని వ్యాఖ్యానించారు. కాగా... కవిత తాజా కార్యాచరణ గమనిస్తే.. బీఆ ర్ఎస్ లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు స్పష్టం అవుతోంది. హరీష్ నియోజకవర్గం ఎంపిక వెను క కవిత భారీ టార్గెట్ ఉన్నట్లు కనిపిస్తోంది.కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన నాటి నుంచి హరీష్ ను ప్రధానంగా టార్గెట్ చేస్తు న్నారు. సిద్ధిపేట ఎవరి జాగీరు కాదని ఈ సంద ర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సిద్దిపేట ప్రైవేట్ ప్రాపర్టీగా మార్చుకున్నారని గతంలోనే కవిత విమర్శించారు. 2028లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కవిత సిద్దిపేట నుంచి పోటీ చేయడం ఖాయమని తాజా వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. అదే విధంగా కేసీ ఆర్ కుమార్తెగా సిద్దిపేట లో సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని భావిస్తున్నారు. అంతే కాదు ఎక్కువ సార్లు గెలిచినందువల్ల హరీష్ రావు మీద యాంటీ ఇంకెంబెన్సీ కూడా ఉందని అంట ున్నారు. మొత్తానికి మాస్టర్ ప్లాన్ తోనే కవిత ముందుకు సాగు తున్నారనేది స్పష్టం అవుతోంది. అయితే... బీఆర్ఎస్, బీజేపీ పైన కవిత చేస్తున్న వ్యాఖ్యల వెనుక అసలు టార్గెట్ ఎవరనేది క్లారిటీ ఇస్తున్నారు. కొత్త పార్టీ ప్రకటన రాజకీయ ఇవ్వనున్నారు.

## ఏపీకి రావాల్సిన ఆదాయం చంద్రబాబు,

# సహచర మంత్రుల జేబుల్లోకి

: వైఎస్ జగన్ ఆరోపణ



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న ఆదాయం పురోగతి సాధించాల్సి ఉండగా తిరుగమనంలో ఉంటుందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ఆ రోపించారు. రావాల్సిన ఆదాయం చంద్రబాబహచర మంత్రుల జేబుల్లోకి వెళుతుండడం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గు తుందని విమర్శించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు పాలన తీరును తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. చంద్రబాబు చెప్పేవన్నీ గారడీ లెక్కలేనని, పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్ అంటూ ఎద్దేవా చేశారు. తప్పుడు లెక్కలతో తన డప్పు తానే కొట్టుకు ంటున్నాడని ఆరోపించారు. కంప్ట్రొలర్ ఆడిటర్ జనరల్ విడుదల చేసిన నివేదికలో ఆదాయం రాబడిలో ఏపీ 22 వ స్థానంలో ఉందని, చివరి నుంచి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు అసమర్ధతే ఇందుకు కారణమని పేర్కొన్నారు.కేవలం రెండేళ్ల కాలానికి 1.97శాతం పెరుగుదల ఉందని ఆరోపించారు. చంద్రబాబు మాత్రం 2024-25లో 11.75 శాతంతో, 2025-26 10.75 శాతం అభివృద్ధితో దూసుకుపోతున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్రానికి ఆదాయం రావడం లేదని, తగ్గుదల మాత్రమే ఉందని వెల్లడించారు.మద్యం, ఇసుక, సిలికాన్ , ప్రభుత్వ భూములు ఎడాపెడా నచ్చిన వ్యక్తులకు దోచుకుంటుతూ జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ పర్యటనలకు ప్రత్యేక హెలికాప్టర్, విమానాలున్నాయని, చేస్తున్నారని విమర్శించారు.

## వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (అంజనేయులు )మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్ ను గురువారం మెదక్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ, ఇతర కార్యక్రమాలలో చేసిన కృషిని జర్నలిస్టులు కొనియాడారు. రానున్న రోజుల్లో సైతం నరేష్ గౌడ్ పట్టణ ప్రజలతో పాటు ఇటు జర్నలిస్టుల సంక్షేమానికి కోసం కూడా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ అన్నారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగరాజు, జర్నలిస్టులు కామాటి కీషన్, సురేంద్ర రెడ్డి ప్రకాష్, కె. రామకృష్ణ, గోపాల్ గౌడ్, లక్ష్మణ్, శ్యామ్, రాము, సంగమేశ్వర్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సర్కిల్ లో వేసవి కాలంలో నీటి ఎద్దడి కలగకుండా చర్యలు చేపట్టాలి..సమావేశం లో డి సి వాణి రెడ్డి.

**- నీటిని వృధా కాకుండా పర్యవేక్షించాలి, వాటర్ మేన్ లతో వాణి రెడ్డి..**



ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్లోని నాగారం డివిజన్ – 5, ఘట్కేసర్ డివిజన్ –,ఎదులాబాద్ డివిజన్ –7,పోచారం డివిజన్ –8 లో ఉన్న వాటర్ మాన్లతో ఈరోజు ఘట్కేసర్ సర్కిల్లోని సమావేశ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి రాబోయే వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్యలు తలెత్తకుండా వాటర్ మాన్లతో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నీటిని మాత్రం వృధా చేయకుండా చర్యలు తీసుకోవాలి అని సూచించారు., సకాలంలో ప్రజలకు నీటిని అందించాలని వాటర్ పైపు లీకేజీ, జామ్ లు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించి నీటిని సకాలంలో అందించేలా సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి , డి ఇ ఇ నరేష్ కుమార్ ,ఏ ఈ రవి కిరణ్ , ఏ ఈ విశేష్ నాయక్ మరియు వాటర్ మ్యాన్లు పాల్గొనడం జరిగింది.

## సికింద్రాబాద్..కంటోన్మెంట్



**వాస్తవ తెలంగాణా కంటోన్మెంట్ /.కరీంనగర్ జిల్లా,** ముత్తరాం, మంథనికి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైన ఘటన సికింద్రాబాద్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తన భార్య స్వరూప (42) ఏదైనా ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబానికి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో డిసెంబర్ లో మారేడ్ పల్లిలోని తన తల్లిగారి ఇంటికి వచ్చిందని మంథనికి గ్రామానికి చెందిన నేరేళ్ల కుమార్ తెలిపారు. ఐతే ఒక ఉద్యోగంలో చేరిన ఆమె కొద్ది రోజులకే అక్కడ ఉద్యోగం మానివేసి వేరొక్క ఉద్యోగం కోసం వెతుకుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి 4న ఆమె సెల్ ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చిందని వెంటనే తమ మేనల్లుడు ప్రదీప్ కు ఫోన్ చేసి అడగగా డిసెంబర్ 29న తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే వెళ్లిపోయిందని తెలిపినట్లు వెల్లడించారు. అనంతరం అన్ని విధాలుగా వెతికినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో జనవరి 9న మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం దొరకలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఎలాగైనా ఆమె ఆచూకిని కనిపెట్టాలని పోలీసులను వేడుకోవడంతో పాటు, స్వరూపను గుర్తించిన వారు తమకు సమాచారమిస్తే రూ. 10వేల నగదు బహుమతిగా అందిస్తామని వారు వెల్లడించారు. గుర్తించిన వారు మారేడ్ పోలీస్ స్టేషన్లో గాని సెల్ ఫోన్ . 9949444415, 9493674415, 7981249463 లకు సమాచారమివ్వాలని కోరారు.

## చర్లపల్లి డివిజన్ లో శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకల్లో బొంతు శ్రీదేవి యాదవ్.



కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం భారతీయ సాహసానికి, పౌరుషానికి నిలువెత్తు రూపం, హిందూ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు చర్లపల్లి డివిజన్ పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ గణేష్ కామన్ వద్ద ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ చిత్రపటానికి బొంతు శ్రీదేవి యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి తరం యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఒంటబట్టించుకోవాలని, క్రమశిక్షణతో కూడిన ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యుద్ధ సమయాల్లో కూడా మహిళలకు అత్యున్నత గౌరవాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి శివాజీ అని, ఆయన నైతిక విలువలు ఎప్పటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.
చర్లపల్లి డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఇటువంటి చారిత్రక మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బొంతు శ్రీదేవి యాదవ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## సదాశివపేటవీరశైవ లింగాయత్ మహిళా కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్
సంగారెడ్డి జిల్లా సదశివాపేట పట్టణంలోని బసవేశ్వర మందిరంలో గురువారం రోజున వీరశైవ లింగాయత్ మహిళా కౌన్సిలర్లు అపర్ణ శివరాజ్ పాటిల్ మరియు ఉల్లిగడ్డ ఉమారాణి గార్లను ఘనంగా సన్మానించారు, అధ్యక్షులు గదిగా రాజు మాట్లాడుతూ రానున్న కాలంలో మరింతమంది కౌన్సిలర్లు గెలవాలని కొనియాడారు, ప్రతి ఒక్కరు బసవేశ్వరుడు చూపించిన మార్గంలో పరిపాలన కొనసాగించాలని అన్నారు, కార్యనిర్వాక అధ్యక్షులు అనిమిశెట్టి జయ ప్రకాష్ మాట్లాడుతూ గెలుపు ఓటంలో సహజము అని అంతకన్నా ముఖ్యము బంధాలు కాబట్టి ప్రతి ఒక్కరు కోపతాపాలకుకుండా కలిసి ఉండాలని అన్నారు, రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో వీరశైవ లింగాయతుల ఐక్యతను కొనసాగించి మరిన్ని స్థానాలను విజయం సాధించాలని అన్నారు, అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ తన హ్యాట్రిక్ విజయవంత నా 26 వ వార్డు ప్రజలు ఉన్నారని వారికి అందరికీ ధన్యవాదాలు తెలిపారు, ఉల్లిగడ్డల ఉమారాణి మాట్లాడుతూ నాకు ఈసారి అవకాశం ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు,



అనంతరం సిందోల్ గుణాకర్ మాట్లాడుతూ రానున్న కాలంలో మరిన్ని విజయాలు చేకూర్చి మహిళలు తమ ప్రతిభను ఘనపరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారిఅమ్రాధి రాచన్న, వీర మహేందర్ రవి సురేష్,శేఖర్,రచప్ప,సతీష్, విశ్వనాథ్,లోకేష్,ప్రవీణ్ మల్లేశం వీరన్న, రేవనప్ప,వైద్యు మహిళలుఅన్నపూర్ణ,పల్లవి లలిత కవిత సవితరమా సంధ్య,సావిత్రి, స్వాతి,అపర్ణ,అర్చన మంజుల, రాజేశ్వరి పద్మ,అరుణ నాగరాణిఉమా ఈ కార్యక్రమంలో పాల్గున్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి,**





**సంగారెడ్డి జిల్లా** సదాశివపేట మండలంలోని గురువారం రోజునమద్దికుంట లో గల ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం మరియు ఉర్దూ మీడియం పాఠశాలలు, పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాల లను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల పెద్దాపూర్ లో వివిధ తరగతులను పరిశీలించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైనన్ని శౌచాలయాలు(టాయిలెట్లు) లేవని,దాతలు ఎవరైనా సాయం చేసేందుకు ముందుకువస్తే, వారి సహకారంతో తీసుకోవాలని హెచ్.ఎం గోపినాయక్ కు సూచించడం జరిగిందని తెలిపారు,మద్దికుంట ఉర్దూ మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు, అనంతర మద్దికుంట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా డిఈఓ అయాన్, ఎంఈవో నవ్యశ్రీ, హెచ్.ఎం మణికంఠ, విద్యార్థులు బోధన సిబ్బందిగా వచ్చి ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు,తాను మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉంటే టీచర్ అంతకన్నా గొప్ప గౌరవం లేదని,అందుకు తగ్గట్టుగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు. ఈ రోజు బోధనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినయకుమార్ ప్రధానోపాధ్యాయులు సురేష్, జాకీర్ హుస్సేన్,టీచర్స్, సీఆర్పీలు రాజేశ్వర్, నాగరత్నం మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి తెలిపారు.

## శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

గాజులరామారం లోని మెట్టుకాని గూడ లో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున (శివాలయం) దేవాలయంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు విజయ పార్థసారథి పర్యవేక్షణలో, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ప్రారంభించారు. పోచమ్మ తల్లి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము మూడు రోజులు పాటు జరుగుతుంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ఎంతో శక్తివంతమైన అమ్మవారు గా ఇక్కడ భక్తులు కొలుస్తారు కోరిన మొక్కులను తీర్చే అమ్మవారి గా భావిస్తారు. ధ్వజస్తంభ ప్రతిష్టించడం ద్వారా ఇంకా ఎంతో శక్తివంతంగా అమ్మవారు ఉంటారని తెలిపారు. అదేవిధంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము 18 19 20వ తారీకు వరకు కొనసాగుతుంది చివరి రోజున శుక్రవారం ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడం జరుగుతుందని అనంతరం, హోమం, వేద పండితులు శ్రీ రాంపల్లి, వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి (ఆలయ కమిటీ చైర్మన్) మేఘాలతో రెడ్డి, రాజు రెడ్డి, రంగారెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సునీత, సుబ్బారాయుడు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల కృష్ణ**







చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 19
ఛత్రపతి శివాజీ చేసిన పోరాటాలను స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకు నడుచుకోవాలని యువజన సంఘాల సమితి అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ అన్నారు చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో గురువారం విశ్వ హిందు పరిషత్ గోరక్ష రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చందర్ దుద్యాల శ్రీనాథ్ మఠం పీఠాధిపతి అంబిక శివ యోగి తో కలిసి ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత జాతి వీరత్వానికి ప్రతీక దేశం సగర్వంగా చెప్పుకునే ధీరుడు యువతరానికి పౌరుషాగ్నిని రగిలించిన గదీరుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు దేశభక్తి సనాతన ధర్మ రక్షణ కోసం శివాజీ చేసిన పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు మేఘాల సామ్రాజ్యాన్ని గడగడలాడించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడని గుర్తు చేశారు పదహారేళ్ల యుక్త వయసులోనే శివాజీ పోరాటాలను ఆది పుచ్చుకొని యావత్ దేశం గర్వించేలా నేటి యువత మొబైల్ ఫోన్లలో డీపీలు వాట్సాప్ లు శివాజీ ఫోటోలు తల్లిదండ్రుల ఫోటోలు పెట్టుకోవాలి తప్ప సినిమా హీరోయిన్లు హీరోల ఫొటోస్ లు పెట్టుకోవద్దని ఇతవు పలికారు చక్రియాల గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు మూడు లక్షల విరాళం అందజేసిన స్థానిక యువ నాయకుడు బక్కారెడ్డి మాధవరెడ్డి ని నిర్వాకులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య ముదిరాజ్ నాయకులు ఆందోల్ కృష్ణ రాజశేఖర్ జయరాం రెడ్డి సత్యనారాయణ ప్రవీణ్ రెడ్డి మల్లేశం పటేల్ అనంతి రాజ మల్లేశం ప్రభు కుమార్ గౌడ్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఉప్పరి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

# కైసర్ నగర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం -- అధికారుల పరిశీలనతో కీలక మలుపు

**- ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్ బృందం స్థల తనిఖీ; "ఇది ప్రభుత్వ భూమేనని" స్పష్టం -- చట్టరీత్య చర్యలకు సంకేతం, తొలగింపులపై కాలనీవాసుల్లో ఉత్కంఠ**







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి దుర్గారావు):** గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం గురువారం కీలక మలుపు తిరిగింది. డబుల్ బెడ్‌రూమ్ గృహాల సముదాయానికి ఆనుకుని పాఠశాల, బస్తీ దవాఖాన, కమిటీ హాల్ నిర్మాణాల కోసం కేటాయించిన భూమిలో అనధికార నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ, పట్టణ పరిపాలన, హౌసింగ్ శాఖల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రత్యక్షంగా పరిశీలించారు.కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో, సంబంధిత ఆర్ఐ, గాజులరామారం డిప్యూటీ కమిషనర్‌తో పాటు కలెక్టర్ కార్యాలయం నుంచి హౌసింగ్ సొసైటీ అధికారులు స్థల పరిమితులు, పత్రాలను పరిశీలించారు. స్థానిక నివాసితులతో మాట్లాడి వారి అభ్యంతరాలను విన్నారు. అనంతరం ప్రాథమిక పరిశీలనలో ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదేనని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం."ప్రభుత్వ భూమిపై ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ మా బాధ్యత" అని అధికారులు వెల్లడించారు. అవసరమైతే కబ్జా నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు ప్రారంభిస్తామని సంకేతాలు ఇచ్చారు.

**డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నేపథ్యం**

గత ప్రభుత్వ కాలంలో దాదాపు నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ భూమిలో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో ఏడు బ్లాకులుగా డబుల్ బెడ్‌రూమ్ గృహాలు నిర్మించారు. సుమారు 756 కుటుంబాలకు గృహాలు కేటాయించగా, ప్రస్తుతం దాదాపు 750 కుటుంబాలు అక్కడ నివసిస్తున్నాయి. మిగిలిన భూమిని ప్రాథమిక పాఠశాల, బస్తీ దవాఖాన, కమిటీ హాల్ నిర్మాణాల కోసం కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే గృహాల నిర్మాణ దశలోనే ఆ కేటాయించిన స్థలంలో కొంత భాగాన్ని కొందరు ఆక్రమించి నిర్మాణాలు ప్రారంభించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇటీవల అదే స్థలానికి ఆనుకుని మరిన్ని నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేయడంతో డబుల్ బెడ్‌రూమ్ వాసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా, పోలీసులు శాంతిభద్రతల దృష్ట్యా చట్టబద్ధ మార్గంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు.

**"మా పిల్లల భవిష్యత్తు కోసం పోరాటం"**

"750కు పైగా కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. మా పిల్లలకు పాఠశాల, పెద్దలకు దవాఖాన, సామూహిక కార్యక్రమాలకు కమిటీ హాల్ అవసరం అన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిని అదే ప్రయోజనాల కోసం వినియోగించాలి" అని కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు. అధికారుల పరిశీలనతో ఆశలు పెరిగినా, కేవలం మాటలకే పరిమితమవుతారా? లేక నిజంగా కబ్జా నిర్మాణాలను తొలగిస్తారా? అన్న ఉత్కంఠ స్థానిక వాసుల్లో నెలకొంది. ప్రస్తుతం పరిస్థితి శాంతియుతంగానే ఉన్నప్పటికీ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి శాఖలు త్వరితగతిన స్పష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల చిత్తశుద్ధి ఎంతవరకు కార్యరూపం దాలుస్తుందో చూడాల్సి ఉంది.

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి చేతులమీదుగా ఏఆర్. ప్రైమ్ రెస్టారెంట్ ప్రారంభం..





**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** గురువారం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లో మహమ్మద్ అమీరుద్దీన్ మరియు బృందం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏఆర్.ప్రైమ్ రెస్టారెంట్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పసందైన రుచులను భోజన ప్రియులకు అందిస్తూ ఏఆర్.ప్రైమ్ రెస్టారెంట్ అందరి ఆదరాభిమానాలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహమ్మద్ కబీరుద్దీన్, మహమ్మద్ సర్వరుద్దీన్, మహమ్మద్ సమీఉద్దీన్, మహమ్మద్ మిరాజుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు, అర్షద్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), సోనూ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధి కారతకు ప్రభుత్వం ప్రాధాన్యత

**- ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ, న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 19** మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జోగిపేట్ వ్యవసాయ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు చౌటకూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 10 లక్షలతో నిర్మిస్తున్న డ్వాక్రా భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ తో కలిసి గురువారం భూమి పూజ చేసి ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళ లను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలన్న ఉద్దేశం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నిక మొదలుకొని నామినేటెడ్ పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసిందని మరికొన్ని పథకాల కు అమలు కు శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధ వహించి అందోల్ నియోజకవర్గం వందల కోట్లు నిధులు చేయించి ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని ఇప్పటికే గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల ఎన్నికల్లో ఇది రుజువయిందని దశరథ్, మల్లారెడ్డి గుర్తు చేశారు కార్యక్రమంలో సర్పంచ్ బేగరి రాజు ఎంపీడీవో శంకర్ పంచాయితీ కార్యదర్శి ఆలయ చైర్మన్ భానూరి లక్ష్మణ్ శివంపేట్ వెంకట కిష్టాపూర్ సర్పంచులు సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్ గణేష్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఈశ్వర్ గౌడ్ వార్డు సభ్యులు సంధ్య లావణ్య అనిల్ కుమార్ పాల్గొన్నారు

## శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు.

**- యువత ధర్మ మార్గంలో నడవాలి..ఎన్‌బిఎంఐ జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్.**



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా :** మహారాష్ట్ర గర్వకారణుడు, హిందూ స్వరాజ్య స్థాపకుడు, వీర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌బిఎంఐ (చీదీవీ×) మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ,

"శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు... ఆయన ఒక ఆలోచన, ఒక ఉద్యమం. ధర్మం, న్యాయం, స్వాభిమానంతో జీవించడమే ఆయన జీవన సందేశం. నేటి యువత శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడిచి, అన్యాయానికి ఎదురు నిలబడి, ధర్మం కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు.అదే విధంగా, దేశ భద్రత, సామాజిక సమానత్వం, మహిళల గౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణలో శివాజీ మహారాజ్ ఆదర్శాలు ఎప్పటికీ ప్రాసంగికమేనని పేర్కొన్నారు. యువత మత్తు, నిర్లక్ష్యం, తప్పు దారుల నుంచి బయటపడి సేవాభావంతో సమాజ నిర్మాణంలో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌బిఎంఐ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. చివరగా "జయ జయ శివాజీ", "ధర్మానికి జయం" నినాదాలతో కార్యక్రమం త్సాహంగా ముగిసింది.

# పలు కాలనీలలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాయత్రి నగర్, రాఘవేంద్ర కాలనీ, అయోధ్య నగర్, న్యూ ఎల్బీ నగర్, శ్రీరామ్ నగర్, సూరారం కాలనీ తదితర ప్రాంతాల్లో శివాజీ మహారాజ్ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్ మరియు పులి బలరాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వాభిమానము, ధర్మ పరిరక్షణకు ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి హిందువుకు స్ఫూర్తిదాయకం. ఈ రోజున మనమందరం శివాజీ మహారాజ్ ఆదర్శాలను అనుసరించి, మన సంస్కృతి, సంప్రదాయాలు, ధర్మాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా నిలవాలి" అని అన్నారు.అదేవిధంగా"హిందువుల ఐక్యతే మన బలం. విభేదాలను పక్కన పెట్టి, హిందూ సమాజం అంతా ఒక్కటిగా ముందుకు సాగినప్పుడే దేశం బలపడుతుంది. ప్రతి హిందూ బంధువు సమాజ హితానికి, దేశాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ భావనలు మరింత బలపడాలని, శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి ఇంటికి చేరాలని వారు ఆకాంక్షించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న యువ నాయకుడు గిరిధర్ కునా



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** గురువారం 286 -- కుత్బుల్లాపూర్ డివిజన్, శ్రీ రాఘవేంద్ర కాలనీలోని శివాజీ సర్కిల్ వద్ద ఆరె-క్షత్రియ సంఘం శివాజీ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ 396వ జయంతి కార్యక్రమానికి యువ నాయకుడు గిరిధర్ కునా ముఖ్య అతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

శివాజీ మహారాజ్ వీరత్వం, పరాక్రమం, నాయకత్వం స్ఫూర్తిని స్మరించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆరె-క్షత్రియ సంఘం శివాజీ సేన, మెడ్చల్ జిల్లా అధ్యక్షులు మరియు రాఘవేంద్ర నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ అంబీర్ ఉమాపతి రావు, చందర్ రావు, మోహన్ రావు కార్యదర్శి, రవీందర్ రావు సుచిత్ర డివిజన్ అధ్యక్షులు,స్థానిక నాయకులు సురేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.





ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ లో శ్రీ ఆర్య క్షత్రియ సంఘశీవారి ఆధ్వర్యంల నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా అర్పించారు.శ్రీరామ్ నగర్ కాలనీ(గాయత్రి నగర్) లో బీజేపీ నాయకులు పాపయ్య దొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం..శ్రీనివాస్ నగర్ లో బీజేపీ నాయకులు శ్రవణ్ బోస్ మరియు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి భారతదేశం కోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలను గుర్తు చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో శ్రీ ఆర్య క్షత్రియ సంఘశీ సభ్యులు,వివిధ కాలనీల వాసులు,జీడిమెట్ల డివిజన్ కీ సంబందించిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భైరవ సహిత వీరాంజనేయ, సీతారామచంద్ర మరియు గణపతి స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమము ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూపతి రెడ్డి .





**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**దూలపల్లి క్రాస్ రోడ్ కొంపల్లి లోని శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థాన కమిటి ఆహ్వానం మేరకు విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పూర్ణచందర్ భరత్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ మరియు మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి గురువారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ....ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహరాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## డాక్టరేట్ అందుకొన్నా రాష్ట్ర ఏఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం...

- శుభాకాంక్షలు తెలిపినా పత్తి కుమార్..



**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా** కాంగ్రెస్ పార్టీ ఏఎస్సి విభాగం అధ్యక్షుడు పత్తి కుమార్ డాక్టరేట్ పొందినా రాష్ట్ర ఏ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం నీ కలిసి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల బాగయ్య, మరియు దబ్బెట రమేష్ పాల్గొన్నారు.

# మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట..సంక్షేమ పథకాలతో చేయూత

- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్**

మేడ్చల్ జిల్లా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలతో చేయూత అందిస్తూ ఉపాధి కల్పిస్తున్నట్టుగా చెప్పారు.మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వం సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారని తెలిపారు.

ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం ఫకీర్ / దూదేకుల, ఇతర బలహీన ముస్లిం మైనారిటీలు 5గురికి మోపెడ్(ఈ–బైక్)లను, "ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం" కింద 35 మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేల చొప్పున 100 శాతం సబ్సిడీ కింద చెక్కులను గురువారం పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఇదే కాకుండా "ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం కోసం వర్క్ ఆర్డర్ల జారీ, తదితర సంక్షేమ పథకాలను కూడా కొత్తగా రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ నియోజకవర్గంలోని లబ్ధిదారుల వివరాలుమోపెడ్ (ఈ– బైక్)ల లబ్ధిదారులు:మొహమ్మద్ అబ్దుల్ ఖలీద్, వేలుపునొరి ఖదీర్ బాషా, మిద్దె దూదేకుల హుస్సేన్, మొహమ్మద్ యాసిన్, పసుపుల మహబూబ్ సుభాని.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం లబ్ధిదారులు రూ.50 వెల రూపాయల ఆర్థిక సహాయం:అయేషా బేగం, షేక్ రసూల్ బి, ఖాదర్ బి, సాఫీగా, రేష్మా బేగం, ఎం డి ముంతాజ్ బేగం, నజమీం బేగం, నజీమ్ సుల్తానా, నసీం బేగం, షాహీ, సైద్ నూర్ జహాన్, తెలబటి చిన్న కాసిం బి, జరీనా బేగం, షబానా బేగం, కౌసర్ ఫాతిమా, వేలుపురి కాసిం బి , పోతుగంటి పీరంబై , మహమ్మద్ ఫహీమ్ బేగం లకు ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అకిటి ఆగం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్,విట్టల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్ , సర్ఫరాజ్, వంశీ, ఆఫ్జాల్ భాయ్ , అన్వార్, ఫహీమ్, హుస్సేన్త నాగూరు బాషా, అల్లా బాషా, మౌలానా, నవీసబ్ , మస్తాన్ అన్వార్ బాషా , మల్లికార్జున, సిద్ధమా, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ 396వ జయంతి ఘనంగా నిర్వహించడం జిరిగింది.

-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.



**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు......**

బహుజన చక్రవర్తి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని, నిజాంపేట్ ఆది జాంబావ ఆలయం వద్ద ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవలు సిపిఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో శివాజీ చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, దళిత రత్న అవార్డు గ్రహిత మేకల నాగేష్, కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్. బాలుపిరు మాట్లాడుతూ కేవలం క్షత్రియులే పాలించే అనే సమయంలో బహుజన చక్రవర్తిగా తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న యోధులు ఛత్రపతి శివాజీ అని అన్నారు. సమ సమాజం గురించి తమ వంతు ప్రయత్నం చేసి, మహిళలకు ప్రాధాన్యత కల్పించి రైతు రాజ్యం కావాలని రైతుని సైన్యంలో తీసుకుని తద్వార పరిపాలన కొనసాగించిన చక్రవర్తి శివాజీ అని అన్నారు. తన రాజ్యంలో 30% ముస్లింలకు సైనికులలో బాధ్యత కల్పించి తన అంగరక్షకునిగా ముస్లింకు చోటు కల్పించి సమానత్వాన్ని చాటిన గొప్ప వ్యక్తి ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. కనుక ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, శివ రెడ్డి, బాల కృష్ణ, నిర్మల, సత్తమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ 396వ జయంతి ఘనంగా నిర్వహించడం జిరిగింది.

-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.





**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....**

బహుజన చక్రవర్తి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని, నిజాంపేట్ ఆది జాంబావ ఆలయం వద్ద ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవలు సిపిఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో శివాజీ చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, దళిత రత్న అవార్డు గ్రహిత మేకల నాగేష్, కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్. బాలుపిరు మాట్లాడుతూ కేవలం క్షత్రియులే పాలించే అనే సమయంలో బహుజన చక్రవర్తిగా తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న యోధులు ఛత్రపతి శివాజీ అని అన్నారు. సమ సమాజం గురించి తమ వంతు ప్రయత్నం చేసి, మహిళలకు ప్రాధాన్యత కల్పించి రైతు రాజ్యం కావాలని రైతుని సైన్యంలో తీసుకుని తద్వార పరిపాలన కొనసాగించిన చక్రవర్తి శివాజీ అని అన్నారు. తన రాజ్యంలో 30% ముస్లింలకు సైనికులలో బాధ్యత కల్పించి తన అంగరక్షకునిగా ముస్లింకు చోటు కల్పించి సమానత్వాన్ని చాటిన గొప్ప వ్యక్తి ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. కనుక ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, శివ రెడ్డి, బాల కృష్ణ, నిర్మల, సత్తమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం- బండారు శ్రీవాణి వెంకటరావు అభినందనలు





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ,"సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# జస్ట్ రూ. 400కే గోవా టూర్.. సికింద్రాబాద్ నుంచి.. బీచ్ లో ఫుల్ ఎంజాయ్..

**గోవా :** అంటేనే మంచి కిక్ ఇచ్చే టూర్. గోవా టూర్ అంటే యువతకు మాత్రమే కాదు.. ఇప్పుడు న్యూలీ మ్యారీడ్ కపుల్స్, ఫ్యామిలీస్ కూడా గోవాకు వెళ్లి ఎంజాయ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు దగ్గర్లోనే గోవా ఉండటంతో ఏటా వందలాది మంది ఇక్కడికి వెళ్తుంటారు. ఇక వేసవి సెలవుల్లో అయితే ఫ్రెండ్స్ తో కలిసి అలా గోవాను చుట్టేయడం ఆనవాయితీగా మారిపోయింది. గోవా.. భారత్ లోని అందమైన చిన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది.గోవాలోని బీచ్ లు, చారిత్రక ప్రదేశాలు, పురాతన కోటలు, ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు పర్యటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గోవా చాలా వరకు బీచ్ లతోనే నిండిపోయి ఉంటుంది. బాగా బీచ్, కలంగుట్ బీచ్, అంజునా బీచ్, పలోలెం బీచ్, వగేటర్ బీచ్.. ఇలా అనేక సుందరమైన బీచ్ లు వేసవిలో పర్యటకులతో నిండిపోతాయి.బీచ్ లతో పాటు గోవాలో ఇమ్మాక్యులేట్ కాన్సెప్షన్ చర్చి చాలా ఫేమస్. పంజిమ్ లోని ఈ చర్చి 17వ శతాబ్దానికి చెందినదిగా చెబుతారు. ఈ ఆలయం గోవాలోని పురాతన మత దేవాలయాలలో ఒకటిగా ఉంది. గోవాకు వచ్చే వాళ్లకు ఇదొక ప్రత్యేక పర్యాటక ఆకర్షణగా ఉంటోంది. ఇక పంజిమ్ కు దాదాపు 21 కి. మీ దూరంలో ఉన్న అంజునా మార్కెట్ లో 50 ఏళ్ల నాటి దుకాణాలు ఉన్నాయి. ఇక్కడ పర్యటకులు బట్టలు, నగలతో పాటు అనేక ఇతర వస్తువులను తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చు. అలాగే



బాసిలికా ఆఫ్ బోమ్ జీసస్.. 1594లో నిర్మించిన ఈ చారిత్రాత్మక గోవా దేవాలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. ఏటా నవంబర్, డిసెంబర్ లలో దీన్ని చూడటానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. అలాగే దూద్ సాగర్ జలపాతం.. గోవాలోని ప్రసిద్ధ దూద్ సాగర్ జలపాతం వర్షాకాలంలో అద్భుతంగా ఉంటుంది.

# ఉచిత ప్రయాణంలో కీలక మార్పు, ఆధార్ తో కాదు- ఇక నుంచి ఇవి తప్పనిసరి

**హైదరాబాద్ :**ఉచిత బస్సు ప్రయాణం పైన ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం పథకానికి ఆదరణ పెరుగుతోంది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ప్రయాణ సమయంలో ఆధార్ కార్డును ఎక్కువ మంది గుర్తింపు కార్డుగా వినియోగిస్తున్నారు. కాగా, ఇప్పుడు ప్రయాణీకులకు ఇక నుంచి ఆధార్ తో అవసరం లేకుండా కొత్త విధానం అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. దీని ద్వారా టికెట్.. ఆధార్ లేకుండా ఈ కొత్త నిర్ణయం మేరకు ఉచిత ప్రయాణం కొనసాగించే వెసులుబాటు మహిళా ప్రయాణీకులకు దక్కన ంది. తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. నిరంతరం సమీక్ష చేస్తోంది. పథకాన్ని మరింత విస్తరించేలా కార్యాచరణ అమలు చేస్తోంది. ఇప్పటి వరకు మహిళలు ఆధార్ కార్డు చూపించిన తర్వాత కండక్టర్ నుంచి జీరో టికెట్ తీసుకుని ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణించవచ్చు. అయితే కొంతమంది మహిళల ఆధార్ కార్డుల్లో పాత ఫొటోలు ఉండటంతో కండక్టర్లు అలాంటి వారిని నిర్ధారించుకోవడం కష్టంగా మారింది. దీంతో, ఉచిత ప్రయాణం చేసే మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయి ంచింది. జూన్ 2వ తేదీ నుంచి ఈ కార్డుల జారీ ప్రక్రియ ప్రార ంభం కానుంది. మూడు రకాల స్మార్టు కార్డులను ప్రవేశ పెడు తున్నారు. ఈ స్మార్ట్? కార్డులను ఒక జిల్లాలోని మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చేయాలని నిర్ణయించారు. తొలి దశ ప్రాజెక్టుగా దాదాపు 5 లక్షల మందికి స్మార్ట్ కార్డులు ఇవ్వను న్నట్లు సమాచారం. దీని తయారీకి సుమారుగా రూ.75 కోట్లు వ్యయం అవుతుందని అంచనా.జూన్ 2 నుంచి స్మార్ట్ కార్డుల పంపిణీఈ స్మార్ట్ కార్డు జారీలో ప్రతి ప్రయాణికురాలికి 16 అంకెల యూఐడీ నంబర్ ఇస్తారు. ఆ కార్డు ముందు సైడ్ఎడమ వైపు లబ్ధిదారు పేరు, గ్రామం, మండలం, జిల్లా తదితర వివరాలు ఉంటాయి. కుడివైపు ఫొటో



ఉంటుంది. వెనక భాగంలో ఉచిత బస్సు పథకానికి సంబంధించిన నియమ నిబంధనలు పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.5 కోట్ల మందికి ఈ స్మార్ట్కార్డులు జారీ అవనున్నాయి. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్తో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ సహాకరంతో ప్రతీ మహిళకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ఈ స్మార్ట్ కార్డు చూపించి మహిళలు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయణం చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం బెంగళూరు, ముంబయి, లక్నో నగరాల్లోని బస్సుల్లో స్మార్ట్కార్డు విధానాల్లో ఎలాంటి ఫీచర్లు చేస్తున్నారు.

# లవర్ దూరం పెట్టిందని సుత్తితో తల పగలగొట్టాడు



**నూతనకల్ :సూర్యాపేట:**ప్రేమించిన యువతి తనను దూరం పెట్టిందనే కక్షతో ఒక యువకుడు రాక్షసుడిలా మారాడు. ఎనిమిదేళ్ల బంధాన్ని మర్చిపోయి, ప్రాణం కంటే మిన్నగా ప్రేమించాల్సిన అమ్మాయిని సుత్తితో బాది చంపేందుకు ప్రయత్నించాడు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న యువతిని చూసి స్థానికులు విస్తుపోయిన ఈ ఘ టన సూర్యాపేట జిల్లాలో పెను సంచలనంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. నూతనకల్ మండలం లింగంపల్లికి చెందిన బోండ్ల మహేష్, అలుగునూరుకు చెందిన స్పందన గత ఎనిమిదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. అయితే వీరి ప్రేమ వ్యవహారం అమ్మాయి ఇంట్లో పెను వివాదానికి దారితీసింది. స్పందన కుటుంబ సభ్యులు ఈ బంధాన్ని అంగీకరిం చకపో వడంతో, ఇటీవలే పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. ఎవరి దారి వారు చూసుకోవాలని, ఒకరినొకరు కలుసుకోకూడదని ఒప్పందం చేసుకున్నారు. పెద్దల మాటకు గౌరవం ఇచ్చి స్పందన.. మహేష్ను దూరం పెట్టింది.ఒంటరిగా దొరికిందని సుత్తితో దాడిపెద్దల ఒప్పందం ప్రకారం స్పందన తనను దూరం పెట్టడాన్ని మహేష్ జీర్ణించు కోలేక పోయాడు. ఆమె తనకే దక్కాలి, లేదంటే ఈ లోకంలోనే ఉండకూడదని క్రూరమైన నిర్ణయం తీసుకున్నాడు. స్పందన తన సోదరితో కలిసి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయం చూసి మహేష్ లోప లికి చొరబడ్డాడు. కళ్లెదుట కనిపిస్తున్న తన మాజీ ప్రేయసిపై కనికరం లేకుండా వెంట తెచ్చు కున్న సుత్తితో తలపై, శరీర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. దెబ్బల తీవ్రతకు స్పందన అరుపులు వేస్తూ రక్తపు మడుగులో అక్కడికక్కడే కుప్పకూలింది.స్తంభానికి కట్టేసి దేహశుద్ధి

స్పందన ఆర్తనాదాలు విన్న స్థానికులు వెంటనే స్పందించి ఇంటి వైపు పరుగు తీశారు. అప్పటికే అక్కడి నుండి పరారవుతున్న మహేష్ను వెంబ డించి పట్టుకున్నారు. ఆగ్రహంతో ఊగిపోయిన ప్రజలు అతడిని స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని నిందితుడిని అదు పులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన స్పందనను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.పెచ్చరిల్లుతున్న ప్రేమోన్మాదంప్రేమ అంటే ఒకరిని ఒకరు గౌరవించుకోవడమని మర్చిపోయి, తన మాట వినలేదని ప్రాణాలు తీసే వరకు వెళ్తున్న ఇలాంటి ఉన్మాదుల చర్యలు సమాజాన్ని కలవరపెడుతున్నాయి. వనస్థలీపురం ఘటన మరువక ముందే సూర్యాపేటలో ఇలాంటి ఘోరం వెలుగు చూడటం చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణా రైతులకు సర్కార్ తీపి కబురు.. ఆ డబ్బులు జమ



**హైదరాబాద్ :**తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్న రేవంత్ సర్కార్ తాజాగా పెండింగ్లో ఉన్న సన్న వడ్ల బోనస్ మొత్తాలను విడుదల చేసి వారి ఖాతాలలో జమ చేసింది. ఖరీఫ్ దానం కొనుగోలు ముగిశాయని, రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లించామని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.సన్నబియ్యం సాగు చేసిన రైతులకు బోనస్2025- 2026 వానకాలం సీజన్లో 2.17లక్షల మంది అన్నదాతలు సన్న బియ్యం వరి సాగు చేశారు. ఖాతాలలో 514. 36 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. గ్రేడ్ ఏ సన్నరకం ధాన్యానికి కేంద్ర ప్రభుత్వంకు క్వింటాలుకు 2389 రూపాయల కనీస మద్దతు ధర చెల్లిస్తూ ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 రూపాయల బోనస్ అందించింది.దీంతో రైతుల ఖాతాలకు క్వింటాలుకు మొత్తం 2,889 రూపాయలు జమయ్యాయి. తమ ఖాతాలను ఈ మేరకు చెక్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 7.49 లక్షల మంది రైతులు సన్న వడ్లను విక్రయించారు. అయితే సోమవారం నాటికి 99.25 శాతం మందికి 1939. 58 కోట్లు బోనస్ గా అందినట్టు ప్రభుత్వం వెల్లడించింది.త్వరలో ఆ డబ్బులు కూడా విడుదలమిగిలిన 14.62 కోట్ల రూపాయలు త్వరలో విడుదల చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ లో తెలంగాణా పౌర సరఫరాల సంస్థ మొత్తం 71.86 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించింది. ఇందులో సన్న రకం వడ్లు 39.08 లక్షల టన్నులు కాగా, ధాన్యం 32.78 లక్షల టన్నులు. ఈ సీజన్లో సాగు విస్తీర్ణం పెరగడంతో కొనుగోలు కేంద్రాలకు కూడా భారీగా సన్నరకం ధాన్యం వచ్చింది.

# ఆ కేసు ఆ గర్భిణీ ప్రాణం తీసిందా మహిళల వెన్నులో వణుకు



**హైదరాబాద్ :**మహిళల కోసం తీసుకువచ్చిన చట్టాలు ఒక్కోసారి మహిళల ప్రాణాలని హరిస్తు న్నాయి అన్న సంఘటన తాజాగా వనస్థ లిపురం గర్భిణీ హత్య కేసులో నిజమైంది. భర్త అత్తింటి వేధింపుల పైన, వారిపైన కేసు పెట్టేలా, కఠిన చట్టాలను తీసుకువచ్చిన క్రమంలో మహిళలు వేధింపులకు గురిచేసిన వారిపైన పెడుతున్న కేసులు, వారి ప్రాణాలు మీకే తీసుకువస్తున్న సంఘ టనలు అనేకం వెలుగుచూస్తున్నాయి.

గృహ హింస చట్టంలో కేసు పెడితే ప్రాణాలకే ప్రమాదంగా పరిస్థితిడొమెస్టిక్ వయలెన్స్ కింద కేసులు పెట్టి తమ జీవితాలతో మహిళలు ఆడుకుంటున్నారు అన్న అభిప్రాయం చాలామంది పురుషులలో వ్యక్తమవుతుంది. ఈ చట్టాన్ని మిస్ యూస్ చేస్తున్నారు అన్న భావన కూడా వ్యక్తీకరిస్తున్నారు. తమ జీవితాన్ని నాశనం చేసి వారు మాత్రం సుఖంగా జీవిస్తున్నారని మహిళలపైన కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టం కొన్ని సందర్భాలలో మహిళల ప్రాణాలమీదకే తీసుకువస్తున్న పరిస్థితులతో దీనిపైన సభ్యసమాజం ఆలోచనలో పడింది.మహిళల వెన్నులో వణుకు పుట్టిస్తున్న ఘటనతాజాగా వనస్థలిపురం గర్భిణీ మహిళ హత్య కేసులో కూడా ఇదే జరిగింది. గృహహింస చట్టం కింద కేసుపెట్టి తన జీవితం నాశనం చేసిందన్న కక్షతో భర్త ఆమెను అత్యంత దారుణంగా హతమార్చిన సంఘటన ఇప్పుడు మహిళల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. భర్త అత్తమామల వేధింపులపైన పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెడుతున్న మహిళలు, తమ సమస్యకు పోలీస్ స్టేషన్ల ద్వారా పరిష్కారాన్ని వెతుక్కోవడానికి భయపడే పరిస్థితి ఇటువంటి ఘటనలతో కనిపిస్తుంది.మహిళల రక్షణ ప్రశ్నార్థకంగాఒకప్పుడు మహిళలకు సంబంధించిన కఠిన చట్టాలు లేనప్పుడు మహిళలు వేధింపులకు గురయ్యారు అన్న చర్చ ప్రధానంగా జరిగింది. కఠిన చట్టాలను తీసుకువచ్చిన తర్వాత కూడా మహిళలు అనేక కేసులలో వేధింపులకు గురవుతూనే, ప్రాణాలను కోల్పోతున్న సందర్భాలు మహిళా రక్షణను ప్రశ్నిస్తున్నాయి. అయితే ఈ చట్టాల కారణంగా పెడుతున్న కేసులు పురుషుల భవిష్యత్తు పైన కూడా ప్రభావం చూపిస్తున్న క్రమంలో పురుషులలో ఈ నేరపూరిత ఆలోచనలు వస్తున్నాయి అన్న అభిప్రాయం కూడా వ్యక్తమవు

# సీఎం మెప్పు పొందడానికి ఎంపీ చామల ప్రయత్నం చేస్తున్నాడు : క్యామ మల్లేశ్




**హైదరాబాద్ :** సీఎం మెప్పు పొందడానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలో చేతిలో ఉందని ఎలా పడితే అలా ప్రవర్తించవద్దు అని బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్ సూచించారు. గురువారం తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. చాలా మున్సిపాలిటీల్లో మెజారిటీ రాకపోయినా కాంగ్రెస్ చైర్మన్ స్థానాలను గెలిచింది. జనగామలో గెలిచిన కౌన్సిలర్ ను కాంగ్రెస్ వాళ్లు కిడ్నాప్ చేశారన్నారు.మేము వెళ్లి గట్టిగా అడిగితే అప్పుడు వదిలేశారు. అధికారులు సరిగ్గా ప్రవర్తిస్తేనే రాజ్యాంగం రక్షించబడు తుందన్నారు. సీఎం ఏమి వ్యాపారవేత్త కాదు..ఆయన రైతు కుటుంబం నుంచి వచ్చినవాడే. కానీ, రైతు బంధు ఎప్పుడూ వేయాలో కూడా తెలియడం లేదననారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంఆ దొంగ వేషాలు వేస్తే ప్రజలు క్షమించరు.
రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు.

## ఏపీ కౌన్సిల్ సమావేశంలో విజిల్స్‌తో వైసీపీ సభ్యుల హంగామా




**అమరావతి :** ఏపీ కౌన్సిల్ సమావేశాల మూడో రోజు కూడా వైసీపీ సభ్యులు నానా హంగామా సృష్టించారు. సభ్యుల అరుపులు, కేకలతో రెండురోజులుగా కౌన్సిల్ సమావేశాలు వాయిదా పడుతున్నాయి. గురువారం కూడా వివిధ అంశాలను ప్రస్తావిస్తూ వాయిదా తీర్మానాలకు పట్టుబట్టారు. వాయిదా తీర్మానాలను మండలి చైర్మన్ మోషేన్‌రాజుతిరస్కరించారు.దీంతో సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్, రమేశ్ యాదవ్, మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు చైర్మన్ పోడియంను ముట్టడించి వెంట తెచ్చుకున్న విజిల్స్ వేస్తూ అంతరాయం కల్పించారు. అయితే వైసీపీ ఎమ్మెల్సీల తీరుపై అధికార పక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సభలోకి విజిల్స్ ఎలా తెచ్చారనే అంశంపై అసెంబ్లీ భద్రతా సిబ్బంది ఆరా తీశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని మంత్రి అచ్చెన్నయుడు అన్నారు. ఈ విషయంలో వైసీపీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో భూకంపం.. పల్నాడు జిల్లాలో కంపించిన భూమి




**పల్నాడు:** ఏపీలో భూప్రకంపనలు భయాందోళనలు సృష్టించాయి. పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రత నమోదైంది. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ నిర్ధారించింది. వినుకొండకు 20 కిలోమీటర్ల దూరంలో భూఉపరితలానికి 10 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించింది. తెల్లవారుజామున 2:33 గంట లకు భూప్రకంపనలు వచ్చాయని తెలిపి ంది.ఈ భూకంప ప్రభా వంతో పల్నాడు జిల్లాలోని వినుకొండతో పాటు దర్శి, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. అకస్మాత్తుగా భూమి కంపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అయితే స్వల్ప ప్రకంపనల కారణంగా ఎటువంటి ప్రాణ,
ఆస్తి నష్టం జరగలేదని తెలుస్తోంది. అయితే, రానున్న రోజుల్లో మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## గద్వాల జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం.. 20 మంది ప్రయాణికులకు గాయాలు



**గద్వాల జిల్లా :** గద్వాల జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం జరిగింది. ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు సమీపంలో గురు వారం తెల్లవారుజామున అదుపుతప్పిన బస్సు గుంతలో పడింది. హైదరాబాద్ నుంచి అనంతపురం వెళుండగా ఈ ప్రమాదం జరిగింది.
ఈ ప్రమాదంలో 20 మందికిపైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. పలువురికి కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 వాహనాల్లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.బస్సు ప్రమాదంలో గాయపడిన పలువురి వివరాలు1. సుబ్బారాయుడు (45 సంవత్సరాలు)గాయం: రెండు భుజాలలో తీవ్రమైన నొప్పి 2. అరుణ (45 సంవత్సరాలు)గాయం: పెల్విక్ ఎముకల ప్రాంతంలో తీవ్రమైన నొప్పి 3. మోహన్ రెడ్డి (63 సంవత్సరాలు)గాయం: తల యొక్క టెంపరల్ ప్రాంతంలో వాపుఎడమ చేయి/ బాహువులో వాపు4. రామేశ్వరమ్మ (45 సంవత్సరాలు)గాయం: ఎడమ చేతి వేళ్లలో కోత గా యం5. రంన్న (28 సంవత్సరాలు)గాయం: కుడి చేతి మణికట్టు ఫ్రాక్చర్6. శివ(24 సంవ త్సరా లు)గాయం: ఎడమ చేతి మణికట్టు ఫ్రాక్చర్7. వీరేశ్ (55 సంవత్సరాలు)గాయం: కుడి చేతి మణికట్టు ఫ్రాక్చర్8. గౌస్ (30 సంవత్సరాలు)గాయం:
బహుళ గీతలు / గాయాలు 9. సేనాత లత (23 సంవత్సరాలు)గాయం: కుడి చెవి నుండి రక్తస్రావం, ఎడమ చేతి మణికట్టు ఫ్రాక్చర్

## రైతులకు ఏపీ సర్కార్ మరో బిగ్ న్యూస్.. అసెంబ్లీలో కీలక ప్రకటన..



**అమరావతి :** ఏపీలో రైతులకు ప్రభుత్వం ఇవాళ మరో శుభవార్త చెప్పింది. రైతులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఓ కీలక అంశంపై అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ క్లారిటీ ఇచ్చారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి రైతుల కోసం ఈ నిర్ణయం అమలు చేస్తామని ప్రకటించారు. దీంతో ఈసారి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యే నాటికి రైతులకు భారీ ఊరట లభించినట్లేనని భావిస్తున్నారు.రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పై జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 22,30,703 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు డిస్కంల పరిధిలో 1,02,538 కనెక్షన్లు ఇచ్చామని మంత్రి తెలిపారు. అలాగే పెండింగ్ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఎప్పుడు ఇస్తారన్న దానిపైనా మంత్రి క్లారిటీ ఇచ్చేశారు.వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ లో ఉన్న 46 వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవి ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఉచిత వ్యవసాయ కనెక్షన్లు కోసం 839.44 కోట్లు ఖర్చు చేశాయని,
పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో 2,61,481 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామని వెల్లడించారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వానికి 1,059 కోట్లు ఆదా అవుతుందన్నారు. అలాగే ఏప్రిల్ నుంచి చేనేతలకు 200 నుంచి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని కూడా ప్రకటించారు.

# అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమైపోదు.. చైర్మన్ బీఆర్ నాయుడు కీలక వ్యాఖ్యలు



**అమరావతి :** కల్తీ నెయ్యి కేసులో పీకల్లోతు కూరుకుపోయిన వైసీపీ, హెరిటేజ్ కంపెనీపై ఆరోపణలు చేయడం దుర్మార్గమని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. హెరిటేజ్ ఎప్పుడూ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదని తెలిపారు. ప్రత్యక్షంగాకానీ, పరోక్షంగా కానీ నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్ర లేదని ఆయన స్పష్టం చేశారు. అబద్ధాన్ని పదే పదే చెబితే అది నిజమవుతుందనుకోవడం మీ భ్రమ. హెరిటేజ్ కంపెనీ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదనేది నిప్పులాంటి నిజమని పేర్కొన్నారు.మండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న బొత్స సత్యనారాయణ విషయాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పి మీ పరువు పోగొట్టుకున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ చెప్పినట్లు ఆడకుండా మాట్లాడే ముందు విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు. నెయ్యి ధరలపైనా వైసీపీ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఓపెన్ టెండర్లలో పారదర్శకంగా వీటిని నిర్ణయించామని తెలిపారు. మా పాలకవర్గం రాగానే మొదటగా మేము స్వామి వారి అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీపడకూదని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు.తక్కువ ధరలకు సరుకులు కొని స్వామి వారికి నాణ్యత లేని నైవేద్యాలు, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం ఏంటని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ విషయంలో మేం రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నెయ్యి ఒక్కటే కాదు అన్ని రకాల పదార్థాల్లోను నాణ్యతా ప్రమాణాలు పెంచామని తెలిపారు. స్వామివారికి సమర్పించే వాటిలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసుకోబోమని.. అయినా ఇదంతా ఆయన సొమ్మే అని అన్నారు. దేవదేవుని సొమ్మని నైవేద్యాలకు, అన్న ప్రసాదాలకు వాడే అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదని స్పష్టం చేశారు.

# అల్పపీడనం ఎఫెక్ట్ తగ్గనున్న ఉష్ణోగ్రతలు



**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వాతావరణంలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నైరుతి బంగాళాఖాతం మరియు భూమధ్యరేఖను ఆనుకుని ఉన్న హిందూ మహాసముద్రం ప్రాంతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు కూడా అదే ప్రాంతంలో స్థిరంగా కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని అమరావతి వాతా వరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.వచ్చే 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా శ్రీలంక వైపు పయ నిస్తుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఇది క్రమంగా బలహీనపడి సాధారణ స్థితికి చేరుకుంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర కోస్తా ఆంధ్ర మరియు యానాం ప్రాంతాల్లో దిగువ స్థాయి ఈశాన్య గాలులు వీస్తుండగా, దక్షిణ కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాల్లో తూర్పు మరియు ఆగ్నేయ గాలులు బలంగా వీస్తున్నాయి.ఔమఘ్ప్రవతీ: అక్కడక్కడా తేలికపాటి పొగమంచురాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉండనుంది. కోస్తా ఆంధ్ర మరియు యానాం పరిసరాల్లో అక్కడక్కడా తేలికపాటి పొగమంచు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో తెల్లవారుజామున పొగమంచుతో పాటు మిస్ట్ (వీఆర్) అధికంగా ఉంటుందని అధికారులు హెచ్చరించారు. వాహనదారులు ఉదయం పూట ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉష్ణోగ్రతల విషయానికొస్తే, చలి పంజా విసరనుంది.

# దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్ళు.. శుభవార్త చెప్పిన వాల్తేరు డివిజన



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరుస్తూ దూసుకుపోతుంది. అవసరమైన చోట ప్రత్యేక మైన ఏర్పాటు చేయడంతో పాటు, హాల్టింగ్ పాయింట్స్ ని కూడా పెంచుతూ పోతోంది. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలోను, కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు, కొత్త రైళ్లను అందించడంలోనూ ఏపీకి ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తోంది. ఇదే క్రమంలో తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడిచే కొన్ని ప్రత్యేక స్పెషల్ రైళ్లకు సంబంధించి కీలక అప్డేట్ ను ఇచ్చింది.చర్లపల్లి - భువనేశ్వర్ న్యూ స్పెషల్ ఎక్స్ప్రెస్ దువ్వాడకువాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కే. పవన్ కుమార్ తెలిపిన మేరకు చర్లపల్లి - భువనేశ్వర్ న్యూ స్పెషల్ ఎక్స్ప్రెస్ మార్చి రెండవ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6:10 నిమిషాలకు చర్లపల్లిలో బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు ఉదయం 9:15 నిమిషాలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 9:17 నిమిషాలకు బయలుదేరుతుంది.భువనేశ్వర్ న్యూ నుండి దువ్వాడఈ రైలు భువనేశ్వర్ న్యూలో ప్రతిరోజు సాయంత్రం 6:30 నిమిషాలకు బయలుదేరి, మరుసటి రోజు తెల్లవారుజామున 3:53 నిమిషాలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి మళ్లీ 3:55 నిమిషాలకు బయలుదేరుతుంది. ఇక ఇదే విషయాన్ని వాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కే. పవన్ కుమార్ తెలిపారు.
చెన్నై సెంట్రల్- బరౌని రైలు దువ్వాడకుచెన్నై సెంట్రల్- బరౌని రైలు ఫిబ్రవరి 22వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు నడుస్తుంది. ఇది ప్రతి ఆదివారం రాత్రి 11:50 లకు చెన్నై సెంట్రల్ లో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల యాభై నిమిషాలకు దువ్వాడకు చేరుకుంటుంది. అక్కడి నుండి రెండు గంటల 55 నిమిషాలకు బయలుదేరి మళ్లీ బయలుదేరుతుంది.
బరౌనీ- చెన్నై సెంట్రల్ రైలు ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 11వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9 గంటలకు బరౌనీ లో బయలుదేరి, శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాలకు దువ్వాడ కు చేరుకుంటుంది.

# విశాఖ స్టేషన్లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ టైమింగ్ మార్పు రేపట్నుంచే..

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం నడుపుతున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే నడుస్తున్న రైళ్లలో పెరుగుతున్న రద్దీ, ప్రయాణికుల డిమాండ్, స్థానిక పరిస్థితుల ఆధారంగా ఈ మార్పులు చేస్తున్నారు. వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వారు ఎప్పటికప్పుడు ఈ మార్పుల్ని తెలుసుకుని ప్రయాణాలు చేయాలని అధికారులు కోరుతున్నారు. ఇదే క్రమంలో తాజాగా విశాఖపట్నం స్టేషన్ కు వచ్చే ఓ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు టైమింగ్ లో స్వల్పమార్పు జరిగింది.
ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి నడుపుతున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 20707 టైమింగ్ లో తూర్పు కోస్తా రైల్వే స్వల్ప మార్పు చేపట్టింది. విశాఖపట్నం స్టేషన్ లో అంతకంతకూ పెరిగిపోతున్న రైళ్ల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ మార్పు చేశారు. ఇప్పటివరకూ సికింద్రాబాద్ నుంచి విశాఖకు వస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు మధ్యాహ్నం 1.45కు వస్తుండగా... దీన్ని కాస్త మరో ఐదు నిమిషాల టైం పొడిగించి 1.50కు వచ్చేలా మార్పు చేశారు.ఈ మార్పు రేపటి నుంచి అమల్లోకి వస్తుందని తూర్పు కోస్తా రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. ఇది మినహా సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు రాకపోకల్లో ఎలాంటి మార్పులూ లేవు. ఇప్పటికే పూర్తి రద్దీతో నడుస్తున్న ఈ రైలులో ప్రయాణాలకు ముందస్తుగా బుకింగ్ చేసుకోవాల్సి వస్తోంది. చివరి నిమిషంలో ప్రయాణాలు చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. అయితే విశాఖ స్టేషన్లో ప్రస్తుతం చేసిన ఐదు నిమిషాల సమయం మార్పు ప్రభావం ప్రయాణికులపై అంతగా ఉండకపోవచ్చు. మరోవైపు విశాఖ స్టేషన్లో రద్దీ కాస్త తగ్గుతుంది.



మరోవైపు దుర్గ్ నుంచి విశాఖకు వచ్చే మరోవందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 20829 టైమింగ్ లోనూ మార్పు చేశారు.

# మహిళా క్రికెట్‌లో మహారాణి.. దిగ్గజాలను దాటేసిన హర్మన్‌ప్రీత్..






వన్డే వరల్డ్‌కప్ విజయంతో భారత మహిళా క్రికెట్ సుదీర్ఘ కలను సాకారం చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ కొత్త ఏడాదిలో చరిత్ర సృష్టించింది. టీమిండియాకు తొలి ఐసీసీ ట్రోఫీ అందించిన సారథిగా అప్పుడు రికార్డు నెలకొల్పిన తను.. ఈసారి దిగ్గజాలకు సాధ్యమవ్వని ఘనత సొంతం చేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళగా హర్మన్‌ప్రీత్ అవతరించింది. ఆస్ట్రేలియా గడ్డపై గురువారం రెండో టీ20లో ఆడడం ద్వారా హర్మన్‌ప్రీత్ ఈ ఫీట్ సాధించింది.దూకుడైన ఆటతో భారత జట్టులో కీలక బ్యాటర్‌గా ఎదిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ తనపేరిట పలు రికార్డులు రాసుకుంటోంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. టీమిండియాను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్‌ప్రీత్.. అత్యధిక మ్యాచ్‌లు ఆడేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేస్తూ... 356వ మ్యాచ్‌లో ఆడింది భారత కెప్టెన్. 189 టీ20లుచిన్నప్పటి నుంచి క్రికెట్టే ధ్యాసగా పెరిగిన ఈ పంజాబీ కెరటం 2009లో అరంగేట్రం చేసింది. అనతికాలంలోనే మూడు ఫార్మాట్లలోనూ పాతుకుపోయింది. ఇండియా తరఫున మిథాలీ రాజ్ ఎప్పుడో అధిగమించిన హర్మన్‌ప్రీత్.. ఆస్ట్రేలియా గడ్డపై బేట్స్‌ను వెనక్కి నెట్టేసింది. ఇప్పటివరకూ ఆరు టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20లు ఆడింది. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్ల జాబితాలో ఎలీసా పెర్రీ (ఆస్ట్రేలియా) 349, మిథాలీ రాజ్(భారత్) 333, చార్లొట్టే ఎడ్వర్డ్స్ (ఇంగ్లండ్) 309, సోఫీ డెవినె(న్యూజిలాండ్) 305 మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.అబ్బాయిలతో కలిసి ప్రాక్టీస్‌పంజాబ్‌లోని మొగా గ్రామంలో1989 మార్చి 8న జన్మించింది. ఆమె తండ్రి హర్మీందర్ సింగ్ జిల్లా న్యాయస్థానంలో క్లర్క్. తల్లి సత్వీందర్ కౌర్ గృహిణి. హర్మన్ వాళ్ల నాన్నకు క్రీడలంటే ఆసక్తి. ఆయన బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ ఆడడం చూసి క్రీడల మీద ఇష్టం పెంచుకుంది తను. దాంతో, అప్పటివరకూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఆమె క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రైవేట్ విద్యా సంస్థలో చేరింది. క్రికెటర్‌గా రాణించేందుకు అన్ని నైపుణ్యాలున్న హర్మన్‌ను చూసిన కమల్దీష్ సింగ్ సోధీ .. తన ప్రైవేట్ అకాడమీలో చేర్చుకున్నాడు. అక్కడ అబ్బాయిలతో కలిసి క్రికెట్ ప్రాక్టీస్ చేసిన తను.. బలంగా షాట్లు కొట్టడంతో పట్టుసాధించింది.సోధీ తర్ఫీదులో రాటుదేలిన హర్మన్ జూనియర్ స్థాయిలో సత్తా చాటి.. 2009 మార్చిలో వన్డేల్లో అరంగేట్రం చేసింది. అదే ఏడాది జూన్‌లో టీ20ల్లోనూ ఎంట్రీ ఇచ్చిన తను నిలకడగా రాణిస్తూ కీలక ప్లేయర్‌గా ఎదిగింది. 2012లో తొలిసారి ఆసియా కప్‌లో సారథ్యం వహించిన హర్మన్ 2016లో మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా ఎంపికైంది. ఆమె నేతృత్వంలో.. భారత జట్టు 2020లో పొట్టి ప్రపంచ కప్ ఫైనల్ చేరింది. అనంతరం మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ రెండు ట్రోఫీలు సాధించి పెట్టింది హర్మన్.

# వరల్డ్‌కప్‌లో డేంజర్‌బెల్స్.. శ్రీలంకను చిత్తుగా ఓడించిన జింబాబ్వే






ప్రపంచకప్‌లో జింబాబ్వే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఇంటికి పంపిన ఆఫ్రికా జట్టు మరో సంచలనం ఈసారి శ్రీలంకను చిత్తు చేసింది. నాకౌట్‌కు అజేయంగా దూసుకెళ్లాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలపై నీళ్లు చల్లింది. బౌలర్ల కృషిని నిలబెడుతూ.. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(63 నాటౌట్), కెప్టెన్ సికిందర్ రజా(45)లు చెలరేగిపోగా.., పొట్టి క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక ఛేదనతో రికార్డు నెలకొల్పింది. తద్వారా ఆసీస్‌పై విజయం గాలివాటం కాదని.. తమలో విజయకాంక్ష ద రగులుతూనే ఉందని పెద్ద జట్లకు హెచ్చరికలు పంపింది సికిందర్ రజా బృందం.

# ఏడు పరుగులకే 6 వికెట్లు.. గెలవాల్సిన మ్యాచ్ అప్పగించిన టీమిండియా..




సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. పొట్టి సిరీస్ తొలిపోరు కంగుతిన్న ఆతిథ్య జట్టు రెండో మ్యాచ్‌లో భారత్‌కు షాకిచ్చింది. ఓపెనర్లు జార్జియా వోల్(88), బేత్ మూనీ(46)ల విధ్వంసంతో టీమిండియాకు సవాల్ విసిరిన ఆసీస్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్(36) పోరాడినా మిగతా బ్యాటర్లు విఫలమవ్వడం విజయావకాశాల్ని దెబ్బతీసింది. అష్లే గార్డ్‌నర్ (3-22) తిప్పేయగా 19 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్.. మూడు టీ20ల సిరీస్‌ను సమం చేసింది.ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. పేసర్లు రేణుకా సింగ్.. క్రాంతి గౌడ్‌లు ఆరంభంలోనే వికెట్ తీయలేకపోవడంతో ఓపెనర్లు జార్జ్ వోల్(88), బేత్ మూనీ(46)లు చెలరేగిపోయారు. పోటాపోటీగా బౌండరీలతో టీమిండియా బౌలింగ్ దళంపై విరుచుకుపడిన ఇద్దరూ.. తొలి వికెకు సెంచరీ భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు బాటలు వేశారు.ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల ఛేదనలో ఓపెనర్లు స్మృతి మంధాన(31), షఫాలీ వర్మ(29)లు ధనాధన్ ఆడినా.. ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఆసీస్ సారథి మొలినెక్స్ ఓవర్లో షఫాలీ వెనుదిరగగా.. డేంజరస్ మంధానను కిమ్ గార్త్(2-16) పెవిలియన్ పంపింది. జెమీమా రోడ్రిగ్స్(4) ఇలా వచ్చి అలా వెళ్లగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(36), రీచా ఘోష్(19)లు కాసేపు పోరాడారు. కానీ.. హర్మన్‌ప్రీత్‌ను గార్త్ ఔట్ చేయడమే ఆలస్యం భారత జట్టు టకటకా వికెట్లు కోల్పోయింది. 7 పరుగుల వ్యవధిలోనేహర్మన్‌ప్రీత్ వెనుదిరిగినా.. మన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు ఉన్నారులే గెలుస్తామనిపించింది. కానీ, అనూహ్యంగా హర్మన్ ఔటయ్యేసరికి 124-4తో ఉన్న టీమిండియా.. ఏడు పరుగుల వ్యవధిలోనే ఆరు వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. గార్డ్‌నర్ 3 వికెట్లతో రాణించగా.. 19 పరుగుల తేడాతో గెలిచిన ఆసీస్ పొట్టి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఫిబ్రవరి 21న అడిలైడ్ ఓవల్‌లో నిర్ణయాత్మక మూడో టీ20 జరుగనుంది.

# తేనటీగల దాడిలో క్రికెట్ అంపైర్ మృతి.. 20 మంది ప్లేయర్లకు గాయాలు



ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో క్రికెటర్లపై తేనటీగలు దాడి చేశాయి. ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. తేనటీగల దాడిలో 65 ఏళ్ల అంపైర్ మృతిచెందినట్లు కాన్పూర్ క్రికెట్ అసోసియేషన్ ఆఫీస్ బియరర్ తెలిపారు. శుక్లాగంజ్ ఏరియాలోని సప్రూ మైదాన్‌లో ఈ ఘటన జరిగింది. బీ అటాక్‌లో సుమారు 20 మంది క్రికెటర్ల వరకు కూడా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. కాన్పూర్‌కు చెందిన మానిక్ గుప్తా క్రికెట్ మ్యాచ్‌కు అంపైరింగ్ చేస్తున్నాడు. అయితే అకస్మాత్తుగా తేనటీగలు ప్లేయర్లు, అఫీషియల్స్‌పై దాడి చేశాయి. దీంతో మైదానంలో గందరగోళం ఏర్పడింది. తేనటీగల నుంచి తప్పించుకునేందుకు ఆటగాళ్లు, ప్రేక్షకులు పరుగులు తీశారు. తేనటీగల దాడిలో అంపైర్ గుప్తాకు తీవ్ర గాయాలయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అక్కడే అతను స్పృహ కోల్పోయాడు. తొలుత అతన్ని శుక్లాగంజ్‌లో ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత అతన్ని కాన్పూర్‌లోని లాలా లజ్‌పత్ రాయ్ ఆస్పత్రికి తరలించారు. కానీ అతను మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. తేనటీగల దాడిలో మరో అంపైర్ కూడా గాయపడ్డారు. కాన్పూర్ క్రికెట్ సంఘం ప్రెసిడెంట్ ఎస్ఎన్ సింగ్ తన ప్రకటనలో అంపైర్ మానిక్ గుప్తా మృతిని ధ్రువీకరించారు. గుప్తాను ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో అతని ముఖం, శరీరంపై ఇంకా తేనటీగలు పట్టుకుని ఉన్నట్లు చెప్పారు. అంపైర్ మృతి పట్ల కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.

# మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్.. దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీగా పతనం




వరుసగా మూడు రోజులు లాభాలు ఆర్జించిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు జోరందుకోవడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్ పై ఏ క్షణంలోనైనా అమెరికా (ఖూూ) దాడి చేస్తుందన్న భయాలు.. ఫెడ్ వడ్డీ రేట్ల పై గందరగోళం కారణంగా సూచీలు పతనమయ్యాయి.ఇవాల్టి పతనంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ.8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1,400 పాయింట్లకుపైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠస్థాయికి పడిపోయింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది.నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి పాల్పడవచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి.

# నిశాంక హాఫ్ సెంచరీ.. లీగ్ దశలో ఆఖరి పంచ్ ఎవరిదో..



చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిశాంక(62) అర్ధ శతకంతో చెలరేగాడు. వేదికగా జింబాబ్వే బౌలర్లను ఉతికేస్తూ అర్ధ శతకంతో కదం తొక్కాడు. బ్లెస్సింగ్ ముజరబని(2-38), ఎవాన్స్(2-35) మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటతో పరుగులు కట్టడి చేసినా.. పవన్ రత్ననాయకే(44) మెరుపు ఇన్నింగ్స్ ఆడడాడు. చివరి ఓవర్లో దునిత్ వెల్లలాగే(15 నాటౌట్) మూడు బౌండరీ బాదగా శ్రీలంక 178 స్కోర్ చేసింది. అదిరే ఆటతో సూపర్ 8కు చేరువైన శ్రీలంక చివరి లీగ్ మ్యాచ్‌లోనూ దంచేసింది. ఆస్ట్రేలియాపై సెంచరీతో మెరిసిన ఓపెనర్ పథుమ్ నిశాంక(62) జింబాబ్వేపైనా ఉతికేశాడు. కుశాల్ పెరీరా(22)తో తొలి వికెట్‌కు 54 రన్స్.. కుశాల్ మెండిస్(14)తో కలిసి స్కోర్ సెంచరీ దాటించిన నిశాంక అర్ధ శతకం తర్వాత గ్రేమీ క్రీమర్(2-27) ఓవర్లో ఔటయ్యాడు. కాసేపటికే కమిందు మెండిస్(7)ను రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు.అయితే.. రత్ననాయకే బౌండరీలతో చెలరగగా లంక స్కోర్ బోర్డు ఊపందుకుంది. హాఫ్ సెంచరీకి చేరువైన రత్ననాయకేను ఔట్ చేసిన ఎవాన్స్.. ఆ తర్వాత బంతికే దుషాన్ హేమంతను డగౌట్ చేర్చాడు. కానీ, ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో వెల్లలాగే(15 నాటౌట్) మూడు ఫోర్లు బాదేసి ఆతిథ్య జట్టుకు భారీ స్కోర్ అందించాడు. 7 వికెట్ల నష్టానికి 178 రన్స్ కొట్టిన లంకను జింబాబ్వే ఓడించాలంటే టాపార్డర్ రాణించాల్సిందే.



## దేవీ శ్రీ ప్రసాద్‌ను హీరోగా పరిచయం చేయాలని సుకుమార్ ప్లాన్ చేశాడట..

టాలీవుడ్‌లో సుకుమార్, దేవీ శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఏ స్థాయి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన చిత్రాలన్ని మ్యూజికల్ బ్లాక్ బాస్టర్స్‌గా నిలిచాయి. దేవీ శ్రీ ప్రసాద్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో బిజీగా ఉన్నాడు. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఫిబ్రవరి 22న కొత్త సాంగ్‌ను లాంచ్ చేయనున్నారు.ఆఫ్ స్క్రీన్‌లో కంపోజర్‌గా ఎన్నో సంవత్సరాలు వర్క్ చేసిన డీఎస్పీ ఫైనల్‌గా ఎల్లమ్మ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బలగం డైరెక్టర్ వేణు యెల్దండి డైరెక్షన్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మిస్తున్నారు. కాగా చాలా కాలం తర్వాత దేవీ శ్రీ ప్రసాద్ యాక్టింగ్ డెబ్యూపై బీటౌన్ మీడియాతో చేసిన ఓ చిట్‌చాట్‌లో ఓపెన్ అయ్యాడు. 'ఎల్లమ్మ సంగీత మూలాలతో ముడిపడి ఉంటుంది. ఈ విషయమే నన్ను సినిమాలో నటించేలా చేసింది. యాక్టింగ్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని చాలా ముందుగానే ప్లాన్ చేసుకున్నానన్నాడు డీఎస్పీ. కొన్నేళ్ల క్రితం పుష్ప డైరెక్టర్ సుకుమార్ తనను హీరోగా పరిచయం చేయాలని ప్లాన్ చేశాడట. అయితే తన తండ్రి అకాల మరణంతో ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చ లేదన్నాడు' దేవీ శ్రీ ప్రసాద్ .త్రివిక్రమ్ శ్రీనివాస్, హరీష్ శంకర్, నిర్మాత ఎస్ థాను, దిల్ రాజు యాక్టింగ్ చేయమని తరచూ తనను ప్రోత్సహించేవారని.. ఆ ప్రోత్సాహం ఇప్పుడు ఎల్లమ్మ రూపంలో మీ ముందుకు వస్తుందన్నాడు డీఎస్పీ. ఎల్లమ్మ కోసం నెలలో కేవలం 10 రోజులు మాత్రమే డేట్స్ ఇవ్వాలని దిల్ రాజు తనను అడిగారని.. ఈ షూటింగ్ ద్వారా తన మ్యూజికల్ జర్నీపై ఎలాంటి ప్రభావం పడదన్నాడు డీఎస్పీ. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్న ఎల్లమ్మ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఛత్రపతి శివాజీగా రితేష్ దేశ్‌ముఖ్.. 'రాజా శివాజీ' ఫస్ట్ లుక్ విడుదల

మరాఠా యోధుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బాలీవుడ్ నటుడు, దర్శకుడు రితేష్ దేశ్‌ముఖ్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాజా శివాజీ' గురించి కీలక ప్రకటన చేశాడు. శివాజీ జయంతి సందర్భంగా అతడికి నివాళులు అర్పిస్తూ.. చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు, సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించాడు. రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రను పోషిస్తూ, ఈ చిత్రానికి దర్శకత్వం కూడా వహిస్తుండగా.. రితేష్ భార్య, ప్రముఖ నటి జెనీలియా దేశ్‌ముఖ్ (ముంబై ఫిల్మ్ కంపెనీ), జియో స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం 2026 మే 1న (మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా) ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. మరాఠీ, హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కాబోతున్నట్లు సమాచారం.ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్ విజువల్స్ ఈ సినిమాకు అందిస్తుండగా, అజయ్-అతుల్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలో సంజయ్ దత్, అభిషేక్ బచ్చన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్ వీరగాథను, ఆయన 'స్వరాజ్యం' కోసం చేసిన పోరాటాన్ని ఈ చిత్రం కళ్లకు కట్టినట్లు చూపించనుంది.




## 'మిరాకిల్' సెట్స్ లోకి హెబ్బా పటేల్: యాక్షన్ మోడ్‌లోకి ప్రభాస్ నిమ్మల కొత్త చిత్రం



టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ "మిరాకిల్". 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ "మిరాకిల్" బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

## వివాదానికి తెర.. సినిమా పేరు మారుస్తామన్న 'ఘూస్‌ఖోర్ పండత్' మేకర్స్




మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ఘూస్‌ఖోర్ పండత్' చిత్రంపై నెలకొన్న వివాదం సుప్రీంకోర్టు జోక్యంతో కీలక మలుపు తిరిగింది. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు దర్శకుడు నీరజ్ పాండే ధర్మాసనానికి హామీ ఇచ్చాడు.

ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా సినిమా టైటిల్ ఉందంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరుగగా.. ఈ విచారణలో దర్శకుడు నీరజ్ పాండే తరపు న్యాయవాదులు కోర్టుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. సినిమా టైటిల్‌తో ఎవరి మనోభావాలను దెబ్బతీయడం తమ ఉద్దేశ్యం కాదని, వివాదాస్పదంగా మారిన ఆ టైటిల్‌ను తక్షణమే మార్చుతామని కోర్టుకు వెల్లడించారు. ఈ మేరకు సినిమా పేరును మారుస్తూ కొత్త టైటిల్‌తో అఫిడవిట్ దాఖలు చేస్తామని వారు పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. భావప్రకటన స్వేచ్ఛ అనేది ఇతరులను అవమానించేలా ఉండకూడదని హితవు పలికింది. టైటిల్ మార్పుపై మేకర్స్ సానుకూలంగా స్పందించడంతో కోర్టు తదుపరి చర్యలకు సిద్ధమైంది. సినిమా పేరు మార్చాకే సెన్సార్ ప్రక్రియ మరియు విడుదల ఉండాలని తెలిపింది. మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా త్వరలోనే నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది.



## పవన్ కల్యాణ్ అభిమానులకు పండగే.. సాంగ్ ప్రోమో అదిరిందంతే..

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా... రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది.టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తోంది. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి~ాబతీు వాట ఖర్ఘుు సాంగ్ ప్రోమో విడుదల చేశారు. పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగే ఈ పాట అభిమానులకు కావాల్సిన ఎలిమెంట్స్‌తో స్టన్నింగ్‌గా ఉండబోతుందని ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది.ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన ఈ పాటను డీఎస్పీ కంపోజిషన్‌లో పీ అభిషేక్ అండ్ డీఎస్పీ టీం పాడింది. ఫుల్ సాంగ్‌ను ఫిబ్రవరి 22న విడుదల చేయనున్నారు మేకర్స్. భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్ క్యూరియాసిటీ పెంచుతున్నాడు

## అర్జున్ 'సీతా పయనం'కు ఇంప్రెసివ్ రెస్పాన్స్.. 4 డేస్ వసూళ్లు ఎంతో తెలుసా..



యాక్షన్ కింగ్ అర్జున్ డైరెక్షన్‌లో తన కూతురు ఐశ్వర్య అర్జున్‌ను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ తెరకెక్కించిన చిత్రం సీతా పయనం కన్నడ యాక్టర్ నిరంజన్ సుధీంద్ర హీరోగా నటించాడు. వాలైంటెన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది.అర్జున్ రాసుకున్న కథ, ఐశ్వర్య అర్జున్ యాక్టింగ్, సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ సినిమాకు హైలెట్‌గా నిలుస్తూ.. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకుంటుకుంటున్నట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. అర్జున్ హోం బ్యానర్ శ్రీ రామ్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పై తెరకెక్కిన ఈ చిత్రం నాలుగు రోజుల్లో రూ.8.7 కోట్ల గ్రాస్ రాబట్టింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రెండో వారం కూడా ఇదే రెస్పాన్స్‌తో మంచి వసూళ్లు రాబట్టడం ఖాయమని మేకర్స్ అంచనా వేస్తున్నారు.అనూప్ రూబెన్స్ సంగీతం నిలిచిందని చెప్పొచ్చు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794